యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM
VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

సంపుటి : 11 సంచిక : 9 2016 డిసెంబర్ 16-31 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. A .P, INDIA.
Call : 9346960601, 9866113513.
christavanaadu@gmail.com, mail@christavanaadu.com
info@christavanaadu.com & christavanaadu1@yahoo.co.in


సత్యవాక్య పోరాటంలో
11 వ, సంవత్సరం

WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com
www.christavanaadu.com
www.facebook.com / christavanaadu

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :
ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




ప్రభువా, నీవు మహాత్మ్యము గల వాడవు. ఆశ్చర్యకార్యములు చేయు వాడవు. ★

ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం ప్రజలు దేవుడు ఆశ్చర్యకార్యములు చేయువాడని నమ్ముదురు. మానవులు చేయలేని, చేయజాలని ఆశ్చర్యకార్యములు దేవుడొక్కడే చేయగలరని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) సంపూర్ణముగా విశ్వసించుదురు. మనమైతే అటువంటి శక్తిగల ఆశ్చర్య కార్యములెన్నో ప్రభువైన యేసుక్రీస్తు చేసినట్లు బైబిలునందు వ్రాయించిన దేవునికి స్తోత్రములు చెల్లింప బద్ధులము. మానవాతీతముగా చేయబడిన, కనబడిన కార్యమేదైనా ఆశ్చర్యకరమే. 2



ఈ క్షణం ఆనందాన్ని అనుభవించకపోతే తర్వాతి క్షణం ఆనందాన్నిస్తుందని ఎలా అనుకుంటావు?
**- పరిపూర్ణానంద**
కాకినాడ



దేవుని కార్యాలు మనలో జరుగుతుంటే సమస్యలు క్లియరవుతుంటాయి. జరుగకపోతే పెరుగుతుంటాయి.
**- బ్రదర్ కె. రత్నకుమార్**
గుంటూరు.



రోగిని ప్రేమించలేని డాక్టరు కూడా రోగితో సమానం.
**- చిరంజీవి**
'శంకర్‌దాదా ఎం.బి.బి.ఎస్. చిత్రంలో.

## జాయ్ చెరియన్ ఇలా చెప్పారో లేదో..!



హైద్రాబాద్ కేంద్రంగా ప్రభు పరిచర్యచేస్తున్నారు క్రీస్తునందు సహూదరి డా.జాయ్ చెరియన్. ఓ టివి ప్రోగ్రాంలో అంతకుముందు ఆమె చేసిన ప్రసంగం ప్రసారం చేయబడింది. దాన్ని ఆనాడే 'క్రైస్తవనాడు' గమనించింది. డా.జాయ్ చెరియన్ "డబ్బుంటే పరేషాన్.. బంగారముంటే పరేషాన్.. యేసుంటే ఏ పరేషాన్ లేదన్నారు" ఆ ప్రసంగంలో. దాన్నే గత 'క్రైస్తవనాడు' నవంబర్ 16-30 ముందు పేజీలో ప్రస్తుత పరిస్థితులు ఆ మాటలకు ఎంతలా అద్దం తెలిపేందుకు సందర్భాన్నిబట్టి ప్రచురించాము. నవంబర్ 8వ, తేదీ నుంచి ఆ మాటలు నిజాలై కూర్చున్నాయి. జరుగుతున్న అనేక సంఘనలు.. చర్చలు ఆ మాటల్లో గల నిజాన్ని చూపుతున్నాయి. వాటిని ఒప్పకనే ఒప్పుకోవాల్సిన పరిస్థితి కనబడుతోంది. దేవుని సేవకుల మాటల్లోగల భావాన్ని ఎరిగిన వారికి.. అవి మేలుకరమౌతాయని ఈ సందర్భాన్ని బట్టి మనం మరోసారి గుర్తించే అవకాశమొచ్చిందంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోగల అనేక సేవకులు.. విశ్వాసులు.

యథార్థమ్ తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను

విజయవాడ, గుంటూరు, తూర్పు / పశ్చిమ గోదావరి, వైజాగ్, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో...
స్టాఫ్, డివిజన్, రూరల్ మరియు అర్బన్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది ఈమెయిల్ కు మీ వివరాలు పంపగలరు
yadarthamj003@gmail.com

ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ

అమ్మ మనస్సున అక్కయ్యకు అశృత అక్షరాంజలి! : ఎడిటర్

## శ్రీమతి స్వర్ణలత ఇక లేరు.. ప్రభువునందు మృతినొందారు !

### ప్రభువునందు మృతినొందిన మృతులు ధన్యులు - బైబిల్



D.O.D.19-12-2016

నేడు ( 21-12-2016) జరిగే కూటమి వివరాలు మరియు ప్రముఖుల మాటల్లో ఆమెను గూర్చి సాక్ష్యాన్ని జనవరి 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందిస్తాం - ఎడిటర్.

అనకాపల్లి, విశాఖపట్నం : దేవుని సేవకు, సేవకులకు బలమైన సహకారులన్న సాక్ష్యం పొందిన కుటుంబం కోట సుబ్బారెడ్డి గారిది. శ్రీమతి స్వర్ణలతగారు నన్ను నా శ్రీమతిని ఎంతో అభిమానించేవారు. మేమిద్దరం కలసి తిరుగుటను బట్టి సంతోషించేవారు. ఆరోగ్యం జాగ్రత్త అంటూ నా శ్రీమతిని హెచ్చరించేవారు. నన్నైతే పేపర్లో వాక్యం.. వివరణలు తగ్గి అడ్వర్టైజ్‌మెంట్స్ ఎక్కువైతే అది తగదనేవారు. దేవుని వాక్యం 'క్రైస్తవనాడు'లోనే ఎక్కువగా ఉంటుందన్న పేరును ఎల్లకాలం కాపాడు.. అదే నీ కుటుంబానికి దీవెనలిస్తుందని హెచ్చరికాపూర్వ ప్రేమను కనబర్చేవారు. అందుక్కారణం - దేవుని వాక్యం యెడల ఆ దంపతులకున్న మక్కువే. (మిగతా 7లో)



## ప్రొఫెసర్ గంటెల ప్రకాశ్ ఓ ప్రసంగంలో ఇలా అన్నారు..

- ఎంతమంది పాస్టర్లు వారి కాంగ్రిగేషన్ (సంఘస్థుల) కొరకు ప్రాణం పెట్టగలరు?
- జీవించి చూపించేదే అసలైన ఇవాంజిలిజమ్. అది దూరం నుంచి చెప్పేది కాదు.

బొమ్మన బ్రదర్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం.
బొమ్మన సత్యరాజ్ కుమార్ టెక్స్‌టైల్స్ వారి
వార్షికోత్సవము మరియు క్రిస్మస్ వేడుకలు

499/- రూ॥లకే
6 లెగ్గింగ్స్
లేదా
5 టాప్స్

బెంగుళూరు
పట్టుచీరలు
రూ. 299/-
399/- 499/-

ఉప్పాడ పట్టు
వైదికపట్టు
శమంతకపట్టు
కనకధారపట్టు
కామధేనుపట్టు
పసిడిపట్టు
అక్షయపట్టు

50% డిస్కౌంట్
Discount
ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే

UPPADA PATTU
VAIDHIKA PATTU
SAMANTHAKA PATTU
KANAKADHARA PATTU
KAMADHENU PATTU
PASIDI PATTU
AKSHAYA PATTU

ప్రత్యేక కౌంటర్‌లో
శారీస్ మరియు రడీమేడ్స్ 1 కొనండి 1 ఉచితంగా పొందండి మరియు పెళ్లి వస్త్రములపై ప్రత్యేక తగ్గింపు కలదు.

ఫ్యాన్సీ శారీ 139/-
చెందేరి ఫ్యాన్సీ 299/-
ఇక్కత్ ఫ్యాన్సీ 299/-

క్రిస్మస్ స్పెషల్ ప్యాకేజీ సేల్
శారీస్, కాటన్ శారీస్, హేండ్‌లూమ్స్, సింథటిక్ శారీస్ మరియు రగ్గులు
రూ. 99/- 139/-

Note : Accept
ALL BANK CARDS



# ఆశ్చర్యకరుడు

(మొదటిపేజీ తరువాయి )

యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో చేసినటువంటి ఆశ్చర్యకార్యాలు తెలియజేసేందుకు నాకైతే ఈ జన్మ సరిపోతుందా? అన్పిస్తుంటుంది! కాని దేవుని చిత్త ప్రకారం చూస్తే సరిపోతుందనే నమ్మాలి. అందుకు దేవునికి స్తోత్రం.

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు.★**

వ్రాయబడిన దేవుని మాట మన ప్రభువైన యేసుక్రీస్తునందు సంపూర్ణముగా నెరవేరిందని మనకు తెలుసు. యేసుక్రీస్తు చేసిన అనేక ఆశ్చర్య కార్యములు నేటి దినాలలో ఘనంగా మనచే ప్రకటించబడు చున్నాయి. ఎందరో అలా చెప్పబడిన వాటిని నమ్మి ఆయనకు శిష్యులుగా మారుతున్నారు. మనమును అలాగుననే నమ్మి ఆయనకు శిష్యులమై ఆయనను వెంబడిస్తున్నాము. ఆయనను గూర్చి బైబిలు నందు వ్రాయబడిన అనేక వచనాలపై సద్విమర్శలు, కువిమర్శలు చేయువారు కలరు.ఎవరైనా సరే బైబిలును చదువకుండా విమర్శించలేరు. విమర్శ చేయువారును, యేసుని ప్రేమించువారును బైబిలు చదువుచున్నారు.

ప్రేమించువారు చదువుచున్నారంటే ఆయనను మరెక్కువగా తెలుసుకొని, తమ జీవితాలను ఆయనకై అంకితం చేయుట కొరకేనన్నది నిర్వివాదాంశం. యేసుని ప్రేమించువారు బైబిలు చదువుట, అనేకులకు ప్రకటించుట సాధారణ విషయం. విమర్శకులు బైబిలు చదివితేనే గాని విమర్శించలేరు. కాబట్టి విమర్శించుటకైనా బైబిలు చదవాలి. విమర్శించు మిష చేతనైనా బైబిలును చదివింపజేస్తున్న యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడే సుమా! ఆ విధంగానైనా క్రీస్తు ప్రకటింపబడుచున్నారు. అందుకు మనం సంతోషించాలి. విమర్శలకు తగు జవాబులు ఇచ్చేందుకు బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా మనం చదవాలి. అలా చదివి గ్రహించే అవకాశాన్ని ఇచ్చినందుకు మనం అట్టి వారిని ప్రేమించాలి. అట్టి విమర్శకుల కొరకు మనం ప్రార్థించాలి. సాత్వికముతో సమాధానాలు చెప్పి వారిని ఆలోచింపజేయాలి. వాక్యమనే విత్తనము వారి హృదయాలలో నాటువారిగా మన మాటలు, జవాబులు ఉండాలి. అలా మనచే నాటబడే ప్రతి విత్తనాన్ని ఫలింపజేయు సమర్థుడు దేవుడేయని మనం గ్రహించుట మరి శ్రేష్ఠమైన సంగతి. ఆ నాటువారిలో మీరు, నేను తప్పక ఉండాలి. అప్పుడే గురువుకు (క్రీస్తు) తగ్గ శిష్యులము అనిపించుకొంటాము. క్రీస్తును పోలి నడుచుకోవడమంటే ఇదే సుమా! శరీరధారులుగా మరే విషయంలోను క్రీస్తును పోలి నడువలేము. ఏదైనా ఒక విషయంలోనైనా తొట్రిల్లుతాము. మనం లోకంలో ఉన్నాము. ఇక్కడున్నదంతయు శరీరాశ, నేత్రాశ, జీవపుడంభమని బైబిలు చెబుతుంది.

అట్టి ఆశలు ఈలోకంలో అధికము కాబట్టి మనం దేవుని మహాకృప వలన లోకానికి అనుగ్రహించబడిన క్రీస్తునందు మన జీవితాలను భద్రము చేసుకొందాము.

**ఆయన మహిమ గల నామము నిత్యము స్తుతింపబడును గాక. సర్వభూమియు ఆయన మహిమతో నిండి యుండును గాక - ఆమెన్ ఆమెన్ ★**

పై వచనం క్రీస్తుకు పూర్వం సుమారు 800 సంవత్సరాల క్రిందటిది. ఆ వాక్యం తర్వాత కాలంలో జన్మించిన మన ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో సంపూర్ణముగా నెరవేరింది. ఈవిషయం బైబిలు చదివే మనందరికి తెలిసిన విషయమే. యేసుక్రీస్తు అను నామము నేడు ప్రపంచమంతటా స్తుతింపబడుతుంది. దేశ భేదాలు లేవు, భాషా భేదాలు లేవు, ప్రాంతీయ తత్వాలు లేవు. ప్రపంచంలో ఆయనను స్తుతించువారు (క్రైస్తవులు) అత్యధికశాతం కలరు. క్రీస్తును వివరముగా, సంపూర్ణముగా తెలుసుకొనుటకు బైబిలు ఒక్కటే ఆధారము.అది సంపూర్ణ గ్రంథము. దాన్ని చదివి గ్రహించేందుకు ప్రపంచంలో గల అన్ని దేశాలందున్న క్రైస్తవులు ఏకీభవిస్తారు. అందునుబట్టి సంతోషిస్తుంటారు.అలా తామెరిగిన క్రీస్తును గూర్చి వారికి తెలిసింది వీరికి, వీరికి తెలిసింది వారికి ప్రకటించుకొంటుంటారు. తద్వారా ఒకరికి ఒకరు క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ క్రీస్తునందు సకలాశీర్వాదాలు పొందుతుంటారు. అట్టి వారి జీవిత విధానాన్ని దగ్గరనుండి గమనించువారికి ఆ విషయం తేటతెల్లంగా కన్పడుతుంది. ఇది జగమెరిగిన నిజం. ఆ విధంగా అన్నిదేశాల క్రైస్తవులు క్రీస్తు కొరకు ఏకమై సువార్తలు ప్రకటించుచు లోకమంతా పయనిస్తున్నారు. ఆయన ప్రేమతత్వమును బట్టి క్రైస్తవులు లోకమును ప్రేమిస్తూ ఆయనను ప్రకటిస్తున్నారు. ఇది ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన ఒకేఒక ఆజ్ఞ! కాబట్టి ఆయన ఆజ్ఞను నెరవేరుస్తూ క్రైస్తవులందరూ సువార్త ప్రకటిస్తున్నారు. ఆయన నామాన్ని బట్టి తమ కొరకు, అక్కరతలు గల అనేకుల కొరకు తండ్రియైన దేవునిని వేడుకొంటున్నారు. ఆవిధంగా దేవుని జ్ఞానగ్రంథమని క్రైస్తవులు నమ్మే బైబిలునందు గల ప్రవచనాన్ని పరిపూర్ణం చేస్తున్నారు.

**అతనిని బట్టి మనుష్యులు తమ్మును తాము దీవించుకొందురు. ★**

ప్రభువు నామమును ఘనపరుచు క్రైస్తవులందరు ఆశీర్వదించబడుదురు. వారిని బట్టి అనేకులు ప్రభువుని తెలుసుకొంటూ తమ జీవితాలను ప్రభువు కొరకు సమర్పించు కుంటున్నారు. అలా జీవన విధానము మార్చుకొన్న క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా లోకంలో ఉన్నారు. మనమును వారి యందున్న వారమై క్రీస్తునందున్నాము. మన బ్రతుకుకాలం క్రీస్తును గూర్చి సాక్ష్యమిస్తుందని మనం గుర్తెరిగి భయభక్తులతో జీవించాలి. అనేకులకు క్రీస్తు ప్రేమను పంచి, ఆయన మార్గంలోకి నడిపించాలి. క్రైస్తవుల లక్ష్యం అదే కావాలి. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించని వారు క్రైస్తవులు కానేరరు. మన బతుకుకాలంలో ఎన్ని ఆత్మలను తన కొరకు సిద్ధపరచారని ప్రభువు ప్రశ్నిస్తే జవాబు మనదగ్గరుండాలి. ఎన్ని ఆస్తులు కూర్చావని ప్రభువు అడుగరు. ఎన్ని ఆత్మలు సంపాదించారని మాత్రమే అడుగుతారు జాగ్రత్త సుమా! అలా సంపాదించిన ఆత్మలను వాక్యంలో పెంచి లెక్క అప్పగించవలసిన వారే క్రైస్తవులు. మనకోసం దేవుడు వేసుకొన్న లెక్క, మన లెక్క సరిపోవాలి. ఏమాత్రం తక్కువగా లెక్క కనబడినా మనకు ఆయనిస్తానన్న పరలోకం దక్కదు. పరలోకం సంగతి తరువాత చూద్దాం. ముందు మన జీవితం హాయిగా ఉంటే చాలని ఈ లోకంలో అనుకొంటే అది క్రీస్తుకు వ్యతిరేకం. ఆయన సువార్త చేయుట వలన మనము ఈ లోకంలో ఆశీర్వాదాలు పొందుచున్నాము. అవి ఆయన సువార్త ప్రకటింపబడుటకు మనం ఇష్టంగా వాడాలి. ఇది క్రీస్తు మనయెడల చూపిన ఉచిత కృప మాత్రమే. మన బ్రతుకు కాలమంతా ఆ కృపను నిలబెట్టుకొనుచు, మన తరువాత తరము వారును నిలుబెట్టు కొనునట్లు వారిని కూడా క్రీస్తుకొరకు తీర్చిదిద్దాలి. అలాంటి క్రైస్తవ జీవితం గలవారి వలన ఆయన ప్రకటింపబడుటచే మాత్రమే ఆయన లోకానికి ఆశ్చర్యకరుడుగా కనబడతారన్నది నిర్వివాదాంశం. ఆయనను ఆశ్చర్యకరునిగా నిరూపించు అనేక సంఘటనలు బైబిలునందు కలవు. అవి మననోటి వెంట చెప్పబడి లోకులు నమ్మాలంటే ముందు మన జీవితం వారికి కొంతమట్టుకైనా ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఎప్పటికప్పుడు మన జీవితాలెలా ఉన్నాయో ఆలోచించుకొని తీర్చిదిద్దుకొను అవసరముంది. యేసుక్రీస్తును మనం ప్రకటింపకపోయినను ఆయన లోకానికి ఆశ్చర్యకరుడే. ఆయన శకపురుషుడు. ప్రపంచ చరిత్రను క్రీస్తుశకము, క్రీస్తుకు పూర్వమని వ్రాయబడునట్లు చేసుకున్న ఆశ్చర్యకరుడాయన. ఇది లోకుల కన్నులకు ఆశ్చర్యం కల్గిస్తుందనుటకు ఎట్టి సందేహం లేదు. ఆశ్చర్యకరరీతిన ప్రపంచాన్ని తన శకంలో నడిపిస్తున్న ఆ ఆశ్చర్యకరున్ని గూర్చి మన బ్రతుకు కాలంలో సంపూర్ణంగా ప్రకటించేట్లు మనముండాలి. ఆయన శకాన్ని అనుసరించుట తప్ప ఈ ప్రపంచానికి వేరొక దారి లేదు. లోక చరిత్రను ఇంతగా ప్రభావితం చేసిన , చేస్తున్న ఆయన్ను ఇప్పటికీ ఆశ్చర్యకరుడు కాదంటారా? ఇంత వివరణ చదివిన మీకన్పించుటలేదా? ఆలోచించండి. ఐతే బైబిల్లో ఈ వాక్యం చదవండి.

**ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే. జనములలో నీ ప్రభావమును నీవు ప్రత్యక్షపరచు కొనియున్నావు. ★**

నేటికి సుమారు 2750 సం॥ల క్రితం అనగా క్రీస్తుకు పూర్వము సుమారు 750 సంవత్సరాలప్పుడు పలుకబడిన పై దేవుని మాట నేటి దినాలలో మన జీవితాలలో ఎంత ఖచ్చితంగా నెరవేరిందో మనకు తెలుసు. క్రీస్తు శకము ద్వారా ఆయన తన ప్రభావమును లోకానికి చాటారు. ప్రత్యక్షంగా మన కన్నులకు కనబడుతుంది. అటువంటి అధిక్యతను పొందుటకు ఆయన ఎటువంటి యుద్ధాలు, వ్యాపారాలు, మోసాలు చేయలేదు. కేవలం తండ్రియైన దేవున్ని ప్రేమించారు. దేవుని చిత్తాన్ని లోకాన జరిగించారు. దేవుని ఉన్నతత్వాన్ని తన జీవన శైలిలో చూపించారు. ఈ సంగతి బైబిలు చదువువారికి తెలిసిన సంగతే.

**సూర్యుడు నిలుచునంతకాలము చంద్రుడు నిలుచునంతకాలము తరములన్నిటను జనులు నీయందు భయభక్తులు కలిగియుందురు. ★**

పరమ తండ్రియైన దేవాధిదేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును అనుసరించు వారిపై గల అపార ప్రేమను వ్యక్తపరచిన పై వాక్యాన్ని మీరు చదివి గ్రహించారని ఆశిస్తున్నా . ఆయన రాజ్యాన్ని గూర్చిన మరొక వచనం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం.....

**సముద్రము నుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును. ★**

ప్రభువైన యేసుక్రీస్తు రాజుగా స్థాపించబడిన రాజ్యములో క్రైస్తవులందరూ పాలివారే. అందరము ఆయన ప్రజలమై యున్నాము. ఆయనే మనందరికి రాజు. ఆయన రాజ్యము ప్రవచన సారము. ఆ రాజ్యములో నాటి నుండి నేటి వరకే గాక ఏనాటికైనా ఉన్న క్రైస్తవులందరూ ధన్యులే సుమా! ఆయన రాజ్యాన్ని గురించి దానియేలు గ్రంథమందు చెప్పబడిన ప్రవచనం

**పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి (క్రైస్తవులకు) గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల పర్యంతము నిలుచును. ★**

పై దేవుని వాగ్ధానము మన ప్రభువైన యేసుక్రీస్తు నోట పలుకబడింది. ఆయన నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, పరలోక సంబంధమైనదని చెప్పినట్లు బైబిల్లో మనం చూడగలం. మరణాన్ని జయించి క్రీస్తు (అభిషిక్తుని)గా లేచినప్పుడు ఆయన రాజ్యం స్థాపించబడింది. అది అనేక సంవత్సరాలకు ముందే పలుకబడిన ప్రవచనం నెరవేర్పుకు సాదృశ్యం. ఆ పరలోక రాజ్య వారసులే క్రైస్తవులని నేడు మనమెరుగుతున్నాం. అనేకులు ఎరుగునట్లు సువార్త ప్రకటిస్తున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. ఆ రాజ్య వారసులుగా జీవిస్తూ మనపై రాజుగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడియున్న ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను ప్రజలందరికిని వివరింపబద్ధులము. ఆ విధంగా క్రైస్తవ జీవితము ప్రేమతో కూడినదైతే ఈ క్రింది వచనాన్ని మన బ్రతుకు కాలంలోనే నెరవేర్చువారమై దేవుని కృపను పొందుతాము. కృపకు పాత్రలగుటకు ప్రయత్నిద్దాం!

**ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు, ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయ దేవుడవు. " నీవు సృజించిన అన్యజనులందరును" వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. ★**

పై వచనాన్ని మన బ్రతుకు కాలంలో నెరవేర్చాలని ఆశిద్దాము - ఆమెన్ (అట్లవును గాక)

# 'క్రైస్తవనాడు' ప్రత్యేకతల్లో కొన్ని... అన్నీ బైబిలుకు అనుకూలమే!

**జీవిత చందాలు అడుగుటలేదు :**

'క్రైస్తవనాడు' ఏనాడూ జీవిత చందాలిమ్మని ప్రచురించలేదు. ఇది 'క్రైస్తవనాడు'కే చెల్లింది. అలా అడుగుట బైబిలుకు వ్యతిరేకం కాబట్టి. ఎంత దొరికితే అంత చొప్పున విశ్వాసులనుంచి దండుకోడానికే 'జీవితచందా' ఉపయోగపడుట కడుశోచనీయం. రేపటి గురించి చింతించొద్దని బైబిలంటే ఏకంగా 'జీవితం' మొత్తానికి ఎలా అడగ్గలం?! జీవితమంటే ఎవరిది? చందాకట్టే పాఠకులదా? లేక పత్రికదా? ఆలోచించాలి. జీవితచందా పాఠకులు కట్టేరనుకోండి! ఆ పాఠకులు బ్రతికున్నంత కాలం పత్రిక పంపాలా? ఎన్ని సంవత్సరాలు? ఆ పాఠకులు చనిపోయిన తర్వాత సంగతో? ఆ పాఠకుల ఇంట్లో వారెవరైనా మళ్లీ చందాకట్టాలా? లేక అలా పంపుతూనే ఉంటారా? పాఠకులు చందా కట్టిన తర్వాత ఆ పత్రికో లేక పేపరో ఎంతకాలం నడుస్తుంది? ఇంతకాలం మీకు పత్రిక పంపగలం అన్న గ్యారంటీ ఆయా పత్రికల వాళ్లు ఇవ్వగలరా? లేక ఇస్తున్నారా?

'జీవితచందాలన్నవి' కేవలం దొరికిన కాడికి దొరికినంత దండుకోడానికే నన్నది 'సత్య'దూరం కాదు. ఇది బైబిల్లో పట్టున్న వారు చెప్పిందే!! పాఠకులందరూ ఇట్టి విషయాలు గమనించాలి. మరి 'క్రైస్తవనాడు' సంగతో? అన్న సందేహానికి ముందే జవాబిచ్చాం. 'జీవితచందా' అడగమని. సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. ఇప్పటికే గతపదేండ్ల నుంచి ఎందరో 'క్రైస్తవనాడు' చదివే పాఠకులున్నారు. కాబట్టి 'సంవత్సర చందా' మాత్రమే అడుగుతాం. 'క్రైస్తవ నాడు' తొలిపేజీ నుంచే 'సువార్త'తో మొదలై తదుపరి పేజీల్లో బైబిల్లోగల అనేక సంగతులను ఆశ్చర్య కర రీతిలో వివరిస్తుంది. 'సువార్త' కు, 'సువార్త సహకారినికి' ఒక సంవత్సరం ముందు నుంచే సిద్ధపడాలని బైబిలే ఘంటాపథంగా చెబుతుంది. అందుకే మేం కేవలం సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. వాక్యానికి లోబడే పరిచర్య చేస్తాం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

**మీ చందా పంపండని ఏనాడూ అడుగుట లేదు:**

పాఠకులకు ఫోన్ చేసో లేక ఉత్తరమేసో మీ చందా పంపండని 'క్రైస్తవనాడు' ఏనాడూ అడుగలేదు. అందుక్కారణం... క్రైస్తవులను అడగనవసరం లేదు. ఎందుకంటే వారు అడక్కమునుపే ఇచ్చే దేవుని కలిగున్నవారు. అదే మాదిరి చూపుతారు. వారే యేసుకు తమ్ముళ్లు, చెల్లెళ్లు తద్వారా దేవుని పిల్లలు. దేవుని పిల్లలను ఆయన పని చేయుటకు ప్రత్యేకించి అడగక్కర్లేదు. ఆయాచితంగా వచ్చే వాటికై వెంపర్లాడరు. ఉచితంగా ఏదీ తీసుకోరు. తాము పొందిన దానికి తగ్గట్లు ఇస్తారేగాని ఎవరికీ ఋణస్థులు కారు.. కాలేరు!

దేవుని జ్ఞానాన్ని నీ ఆస్తి అంతా ఇచ్చి కొనుక్కోమంటుంది బైబిలు. కాబట్టి 'క్రైస్తవులు' తాము ఆయా పేపర్ల ద్వారా ఎంతగా దేవుని జ్ఞానాన్ని నేర్చుకుంటుంటారో అంతాగా వెల చెల్లిస్తూనే ఉంటారు. అందుకు భిన్నంగా ఉన్న వారు క్రైస్తవులే కారంటుంది బైబిలు. పిసినార్లు (లోభులు) 'క్రైస్తవులే' కారు... కాలేరు అని నిర్ద్వందంగా చెబుతుంది బైబిలు.

తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లో మరికొన్ని 'సత్యాలు' చదివి ఆచరణలో చూపండి. అప్పుడు దైవాశీర్వాదాలన్నవి వాటంతటవే మీ చెంతకొస్తాయి.

– బ్రదర్ వైకెయార్

## టిప్స్

❒ పడుకునేటప్పుడు మెడ కింద కచ్చితంగా తలగడలాంటిది పెట్టుకోండి. ఇలా చేయడం వల్ల కళ్ల కింద భాగానికి చక్కగా రక్త ప్రసరణ అవుతుంది. దీని వల్ల నల్లని వలయాలు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి. కళ్లవాపు సమస్యలు దరిచేరవు.

❒ వేడినీటిలో సర్ఫ్‌వేసి ఫ్రిజ్ లోపలి భాగాన్ని తుడవాలి. ఆ తరవాత వంటసోడా, వెనిగర్, అమోనియాను సమపాళ్లలో తీసుకుని అక్కడక్కడా చల్లితే దుర్వాసనలు పోతాయి. ఫ్రిజ్ శుభ్రపడుతుంది.

❒ చేతులకంటిన కిరోసిన్ వాసన పోవాలంటే కాస్త పెరుగుని చేతులకు రుద్దుకొని తరవాత సబ్బుతో కడుక్కుంటే ఫలితం ఉంటుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# హృదయస్థానం

హృదయస్థానం క్రీస్తుదవాలి. అంతకు మించి ఎవర్ని నింపుకున్నా.. నింపుకొంటున్నా... దేవునిలో భ్రష్టులగుట ఖాయం. ఇది బైబిలు చెప్పిన నిజం. ఎవరైనా అనుకోవచ్చు.. తమ హృదయంలో స్థానం క్రీస్తుదేనని. కానీ ఓ సారి పరీక్షించి సరిచూసుకోండి. క్రీస్తుకు హృదయంలో స్థానం లేదనిపిస్తే కనీసం ఇప్పటినుండైనా మారాలి. హృదయం నిండిన దానిని బట్టి నోరు మాట్లాడునని ప్రభువంటే దానర్థం... మన హృదయాల్లో దేవుని వాక్యం నింపుకుంటామని. అలా నింపుకుంటే ఆ వాక్యాన్నే మాట్లాడతామని. తద్వారా దైవాశీర్వాదాలు మెండుగా పొందుకుంటామని. అంతేగాని కొన్ని తప్పుడు మాటలను మాట్లాడిన ఇతరుల్ని చూసి హృదయం నిండిన దాన్ని బట్టి నోరు మాట్లాడుతుందని వారిని చులకన చేయుటకు కాదని గుర్తెరగాలి. హృదయస్థానం క్రీస్తుదైతే... మన బ్రతుకులు దినదినం ప్రవర్థమానమౌతాయి. సంవత్సర సంవత్సరానికి వర్ధిల్లుతాయి. సమాజంలో ఓ మంచి గుర్తింపునిస్తాయి. 'లోకంలో' చిన్న వారమైనప్పటికి 'మహిమ' గలవారంగా గుర్తించబడతాయి. 'కాసు'తో చేయ శఖ్యము కాని కార్యాలను 'యేసు' శక్తితో చేయగలం. మనకు కలిగే ప్రతీమేలును బట్టి యేసుక్రీస్తు పేరట తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. అలాగే మనకు సహాయం చేయువారికీ కృతజ్ఞతలు చెప్పగలం. ఆ సహాయం చిన్నదైనా లేక పెద్దదైనా! శ్రమలున్నా, లేకున్నా, దు:ఖంలోనున్నా, సంతోషంగానున్నా దాన్ని దేవునికే ఆపాదిస్తాం. ప్రతి విషయంలోనూ 'ముందుగా' ఆయన్నే తలస్తూ కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. దినదినం, సంవత్సర సంవత్సరానికి మన 'అభివృద్ధి' లోకస్తులకు తేటతెల్లంగా కన్పింపజేయగలం. ప్రేమయైన దేవుని కలిగి అందరినీ ఒకే విధంగా ప్రేమించగలం. లోకంలో పొందినదేదైనా అది పరిచర్య చేయువారందరికీ 'అక్కర' కొలదీ ఇవ్వాల్సినవారమని గుర్తెరుగుతాం. తద్వారా అందర్నీ సమానంగా చూగడలం. ఎరిగిన దాన్ని ఆచరణలో పెట్టి... క్రీస్తు నెరుగని ఇతరులకు క్రైస్తవుల జీవితాలు ఇంత గొప్పవా అని ఆలోచించేట్లు చేయగలుగుతాం. రేపటి గురించి ఆలోచించక క్రీస్తు కొరకు నేడేం చేయగలమని ఆలోచిస్తాం. ఇవి బైబిలు చెప్పిన సత్యాల్లో కొన్ని. ఇప్పటివరకు చదవబడిన ప్రాముఖ్య సంగతులను మీరు కలిగి ఉంటేనే మీ హృదయంలో క్రీస్తు ఉన్నట్లు. ఇప్పుడు చెప్పండి మీ హృదయస్థానమెవరిదో?!

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తిము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# దేహం మట్టితో చేసిందా?

**నే**డు మనిషి తన ఆలోచనలతో ఎన్నో ఉపయోగకరమైనవి, అలాగే హానికరమైనవి ఆవిష్కరిస్తున్నాడు. ఉపయోగకరమైనవి ఎన్నైతే ఉన్నాయో అందుకు ధీటుగానే హానికల్గించేవి కూడా ఉన్నాయి. చివరకు మనిషే నాశనపాత్రుడై మానవ బాంబు రూపంలో విధ్వంసాలు సృష్టిస్తున్నాడు. ఇటువంటివన్నీ పుట్టేది ఆలోచనలోనే. మనిషి ఆలోచనే అభివృద్ధికైనా, నాశననికైనా ప్రధానమైనది. సాధారణంగా ఆలోచన 'బుర్ర'లోనే పుడుతుందని అనుకుంటారు. ఏ పనైనా సఫలీకృతంకాకపోతే 'మట్టిబుర్ర', 'మతిమరుపుబుర్ర'ని అనేకరకాలుగా తిట్టుకొనుట చూస్తున్నాం, వింటున్నాం. నిజంగా మనిషి 'బుర్ర' మట్టైతే పైన చెప్పబడిన ఆవిష్కరణలు జరుగుతాయా? దేవుడు ప్రారంభ నరుని మట్టితో చేసారని, నరునినుండి తీయబడిన ఎముకతో స్త్రీ చేయబడిందని బైబిల్ చెబుతుంది. ఆ తర్వాత ప్రతివారు వారినుండే పుడుతున్నారని చెబుతుంది. ఇది దేవుడు మానవజన్మకు పెట్టిన క్రమమది. టెస్ట్‌ట్యూబ్‌ల ద్వారా పుట్టించేందుకైనా మనిషి అవసరం తప్పనిసరి. చనిపోయిన తరువాత శరీరం శవంగా మారి మట్టైపోతుందనీ బైబిల్లో వ్రాయబడింది. బైబిల్ చెప్పిందే సత్యం. కాని మనిషి జీవించినంతవరకు శరీరం ఓ గొప్ప అద్భుతం. ఎందుకంటే అందున్న దేవుని ఆత్మ వర్ణణాతీతం. ఇది తెలియని కొందరు బ్రతికి ఉన్నా చనిపోయినా మనిషి దేహం మట్టేనని అంటారు. వారిని అవివేకులుగా భావించక వారికి వివేకంతో విశదీకరించాలి. అదెలాగో చదవండి..

చెట్టుతో కాగితాన్ని తయారుచేస్తారు కదా. తయారైయ్యాక కాగితాన్ని కాగితమని అంటామే గాని చెట్టునుండి వచ్చింది కదాయని చెట్టు అనము. అలా పిలుచుట హాస్యాస్పదంగా ఉంటుంది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

కాబట్టి దేనినుండి ఏది తయారైందో తెలుసుకొనుట తప్పులేదు కాని ఎందుకు తయారైందో తద్వారా మనకున్న అవసరాలేంటన్నదని గ్రహించుటే ముఖ్యం. కాబట్టి మనిషి వృద్ధిచేసిన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. సమాజశ్రేయస్సు నిమిత్తం మరిన్ని ఆలోచనలు కలగాలని దేవునిని వేడాలి. ఎందుకంటే ఆశీర్వాదాలోచనలు పుట్టించుట దేవుని చిత్తం. దైవపూరితమైన ఆలోచనలు లేకే నేడు లోకాన దుశ్చర్యలు జరుగుతున్నాయి. కడకు వారి దేహంతోనే అనేకులను మట్టుపెడుతున్నారు. నిజంగా దేవుని ఆత్మ నివసించే దేహం కలిగున్నారని వారు ఎరిగుంటే అలా చేయలేరు. దేహం విలువ తెలుసుకొని దేవునికి మహిమార్థంగా లోకాన బ్రతుకుతారు.

మానవ దేహం విలువ తెలుసుకుంటే దేవునికి మహిమార్థంగా బ్రతికేస్తారా? అనే ఆలోచన మీకు కలగొచ్చు. అవుననే అంటాను. అదెలాగో చెప్తున్నా చదవండి...

ఏదైనా వస్తువు కష్టార్జితంతో కొనుక్కొని ధ్వంసం చేయగలమా? చేయలేంగదా. దానిని ఎక్కడపెట్టాలో నిర్ణయించుకొని, అందరి దృష్టి దాని మీద పడి, దాని గూర్చి చర్చించుకోవాలని ఆలోచిస్తాం. అలాగే దేహం విలువ తెలిసిన వారు దానిని గాయపర్చుకోవడం, నాశనం చేసుకోవడంలాంటి దుశ్చర్యలకు పూనుకోరు. ఎదుటివారిని అలా చేయనివ్వరు. ఇది ముమ్మాటికి నిజం. అలా ఎవరాలోచిస్తారో వారిపై దేవుని దృష్టి వెంటనే కేంద్రీకృతమౌతుంది. దేవునిచే ప్రేమించబడతారు. దేవుడు ఒక్కడే. ఆయనే మనకు తండ్రి. మీ దేవుడు మా దేవుడు అనే తారతమ్యాలు, కులమత బేధాలు మనుష్యులకు తప్ప దేవునికి లేవు. కాబట్టి ఆయన అందరిని ప్రేమిస్తారు. ఆ ప్రేమతో అందర్ని సక్రమమార్గాన నడుపుతారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

5 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-31 డిసెంబర్ 2016

బైబిల్ - గ్రాంథిక విభజన

## పరిశుద్ధ గ్రంథము (THE HOLY BIBLE)



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

**పాతనిబంధన (OLD TESTAMENT)**

ధర్మశాస్త్రము (5) : 1. ఆదికాండము, 2. నిర్గమకాండము, 3. లేవీయకాండము 4. సంఖ్యాకాండము 5. ద్వితీయోపదేశకాండము

చరిత్ర (12) : 1.యెహోషువా 2. న్యాయాధిపతులు 3. రూతు 4. 1వ సమూయేలు 5. 2వ సమూయేలు 6.1వ రాజులు 7. 2వ రాజులు 8. 1వ దిన వృత్తాంతములు 9. 2వ దినవృత్తాంతములు 10. ఎజ్రా 11. నెహెమ్యా 12. ఎస్తేరు.

పద్యకావ్యములు, జ్ఞాన వాక్యములు (5) :

1. యోబు 2.కీర్తనలు 3. సామెతలు 4. ప్రసంగి 5. పరమగీతము

ప్రవక్తలు (17) :

1. యెషయా 2. యిర్మీయా. 3. విలాపగీతములు. 4. యెహెజ్కేలు. 5. దానియేలు. 6. హోషేయ. 7. యోవేలు. 8. ఆమోసు. 9. ఓబద్యా 10. యోనా. 11. మీకా. 12. నహూము. 13. హబక్కూకు. 14. జెఫన్యా. 15. హగ్గయి. 16. జకర్యా 17. మలాకీ.

**క్రొత్త నిబంధన (NEW TESTAMENT)**

సువార్తలు (4) : 1. మత్తయి సువార్త 2. మార్కు సువార్త. 3. లూకా సువార్త 4. యోహాను సువార్త.

సంఘ చరిత్ర (1) : అపొస్తలుల కార్యములు.

పత్రికలు (21) : 1. రోమా 2. 1వ కొరింథీయులు 3. 2వ కొరింథీయులు 4. గలతీ. 5. ఎఫెసీ. 6. ఫిలిప్పీ. 7. కొలస్సీ 8. 1వ థెస్సలోనికయులు 9. 2వ థెస్సలోనికయులు 10. 1వ తిమోతి 11. 2వ తిమోతి 12. తీతు 13. ఫిలేమోను 14. హెబ్రీ 15. యాకోబు 16. 1వ పేతురు 17. 2వ పేతురు 18. 1వ యోహాను 19. 2వ యోహాను 20. 3వ యోహాను 21 యూదా.

ప్రవచనము (1) : ప్రకటన.

## పిల్లల పెంపకంలో తల్లిదండ్రులపాత్ర!

నేటి సమాజంలో అనేకులు తమ పిల్లలను సక్రమంగా పెరుగుతున్నారని అనుకుంటున్నారు. లోకంలో ఘనంగా ఉండాలని వారి పిల్లలను పెంచుతున్నారు గాని దేనిని అనుసరిస్తే పిల్లలు ఘనులవుతారో ఎరుగకపోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రతి ఒక్కరు లోకంలో ఘనులవలేరు. ఒకరు ఒక విషయంలో ఘనంగా ఉంటే వారిని తలదన్నేవారు మరొకరు వస్తున్నారు. వచ్చినవారు గొప్పవారా? అని ఆలోచిస్తే వారినీ తలదన్నే వారు మరొకరు. ఇలా చూసుకుంటూపోతే లోకంలో ఒకరికి మించి మరొకరు పుట్టుకుంటునే వస్తున్నారు. వారి ఘనత భూమి మీద కొంతకాలానికి మరిచిపోతూనే ఉంటున్నారు. దీనిని ఘనతంటే అది మన బుద్ధిహీనతే సుమా! ఒక సారి ఆలోచించండి. ఘనత అనేది నిత్యమైనదైయుండాలి. ఎవరూ మరువనిదైయుండాలి. ఇవి పిల్లలకు ఉండాలంటే కేవలం దేవునిలోనే సాధ్యం. అందుకు యేసుక్రీస్తువారే మనకు ప్రత్యక్షసాక్షి. ఆయన తల్లిదండ్రులు దేవునిలో పెంచటం ఆయన దేవుని వాక్యంలో, దేవుని మార్గంలో నడవటం వల్ల దేవుని ఆయనను శకపురుషునిగా చేసారు. ఆయన పుట్టి ఇప్పటికీ 2000 సంవత్సరాలు గడిచాయి. ఇప్పటికి, మరెప్పటికి ఆయనను తలదన్నే వారు వుండరు. ఘనతంటే ఇలా ఉండాలి. ఇది దేవుడు మాత్రమే ఇవ్వగలిగే ఘనత. ఎప్పటికి మరువలేనిది మరెప్పటికి తిరగరాయనిది. బైబిల్లో చూస్తే......... దేవుని కోసం బ్రతికిన వారందరు ఘనత పొందినవారే. వారి పేర్లు వాడకుండా మనం బైబిల్ను బోధించలేమని మనకు తెలుసు. పిల్లలను దేవునిలో పెంచితే దేవునిలోనూ, లోకంలోనూ ఘనులముగా పెరుగుతాం. దేవుని కోసం బ్రతికిన వారికి ఆయన ఇచ్చిన ఘనతను మరెవ్వరూ దానిని అధిగమించలేరు. ఎందుకంటే ఆయన ఇచ్చే మహిమ ఘనతలు వేరెవ్వరూ ఇవ్వలేరు. మనం పిల్లలను పెంచే విషయంలో యధార్థత ఉండాలి. ఏదో ఆశించి పెంచితే కడకు అది నాశనానికే గాని దేవుని చెంతకు కాదు. తల్లిదండ్రులు లోకంలో పెరిగితే కూమారులు కూడా లోకంలోనే పెరుగుతారన్నది బైబిలు చెప్పిన మాట.

**తండ్రియేమి చేయుట చూచెనో కుమారుడు అదే చేయును ★**

పిల్లలు దేవునిలో పెరగాలంటే తల్లిదండ్రులు ముందు " దేవుని ప్రేమలోనూ", "వాక్యంలోనూ" పెరిగితే వారి పిల్లలను కూడా దేవునిలో పెంచగలరు. అలా పెంచినప్పుడే దేవుడు మీకు మీకుటుంబానికి ఘనత మహిమ కలుగజేస్తారు. ఆలోచించండి! ఆచరించండి!! దేవుని ఘనత మహిమ ప్రభావములు యుగయుగములు ఉండునుగాక!! ఆమేన్. -బ్రదర్ వై.ఎల్. రవిరాజు


● బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!
● తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?
● అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి? తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.

దొంగ డిగ్రీలు అమ్ముతున్నారు జాగ్రత్త!
రెవ.డాక్టర్ ఎ.బి.జోసఫ్ కిశోర్
వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో




**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

**'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '**

## లేనివాటిని ఉన్నట్లుగా పిలుచు దేవుడు

దేవుడు జరుగవలసినవి జరిగినట్లు చెప్పును. ఆయనసుకున్నదేదీ జరుగకమానదు. మనం కూడా అలాగే అనుకోవాలని ఆయన ఉద్దేశం. అలాంటి నమ్మకం కలిగి జీవించువారు తప్పక అనుకున్నవన్నీ పొందుతారు. తను అనుకున్నవన్నీ నెరవేర్చుకొనుటకు దేవుడెలా శక్తిగలవాడో ఆయనను నమ్మిన వారును అలాంటివారే అయ్యుండాలన్నదే దేవుని చిత్తం. ఈ విషయమై బైబిలునందు గల వివరణాపూర్వక వాక్యభాగాంశాలను ధ్యానిద్దాం! దేవుడు జరగబోవువాటిని జరిగినట్లు చెప్పునని తెలుసుకోవాలనే దానియేలు గ్రంథం ఈ వాక్యం. వ్రాయబడింది.

**ఆ రాజులకాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను. ★**

పై వాక్యభాగములో చూస్తే అప్పటికి క్రీస్తు రాజ్యము స్థాపింపబడకపోయిననూ దేవుడు "స్థాపించెను" అని క్రీస్తురాజ్యాన్ని స్థాపించినట్లు వ్రాయించారు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుకొను శక్తిమంతుడు కనుక ఆయనకు సాధ్యమే. దేవునికి అసాధ్యమైనదేదీ లేదని ఆస్తికులు నమ్మిక. బైబిలునందు దేవుని సంకల్పాలన్నీ అలాగే ఉంటా యని, అవి నెరవేరుతాయని తెలుసుకొనుట లేఖనాలను చదివి నమ్మినవారికి సులువుగానే అర్థమౌతుంది. దేవుడు మనలను కూడా అలాగే ఉండమన్నాడని, ఉంటే మనసంకల్పాలను కూడా నెరవేర్చుకొనగలం. అందుకు సహాకుడు దేవుడేనన్నది బైబిలు భరోసా. ఇందుకు లేఖనసాక్ష్యమేదైనా ఉందాని బైబిలును పరిశీలిద్దాం. పరిశీలిస్తే కనబడే కొన్ని వచనాలు ధ్యానించితే మనందరము ఆధ్యాత్మికంగా మేలుపొందే వారమవుతాము. ఆయన అనుగ్రహించు ఉచిత కృపకు పాత్రులమవుతాం! లేఖనాలలో ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాట మనందర్నీ విశ్వాసంలో ఎదిగింపచేస్తూ ఫలింపజేస్తుంది. ఆయనిచ్చు ఫలాలను సంపూర్ణముగా పొందుటకు లేఖనాలను నేర్చుకొంటూ సాగిపోదాము.


**ప్రార్థనలో మేరేమి అడిగినను అవి పొందియున్నామని నమ్ముడి. ★**

ప్రభువుని అడిగినవి పొందినట్లు ప్రార్థన చేస్తున్నారా? లేక పొందనట్లు ఇంకనూ అడిగినవే అడుగుచూ వాటికోసమే ప్రార్థించుచున్నారా? ఆలోచించండి. క్రైస్తవులు అడిగేవారిగా ఉండకుండా అడిగినవి పొందియున్నామని నమ్మేటంత విశ్వాసం గలవారైఉండాలి. అలాంటి క్రైస్తవులకు మాత్రమే విజయం లభిస్తుంది. ఎందుకంటే క్రీస్తులోకొన్ని జయించయున్నాను అని పలికినమాట మనందకు ఆదరణ కావాలి. ఆయన జయిస్తే ఆయనను అనుసరించు క్రైస్తవులు కూడా ఈ జీవనయానంలో జయిస్తున్నారని నమ్మాలి. విశ్వాసమంటే అదే సుమా! అప్పుడే ఆ విజయ ఫలాలు పొందగలమన్నది నిర్వివాదాంశం. ఆలోచించండి! తప్పక ప్రార్థనలో అడిగిన వాటిని పొందినట్లు భావించి, అవి ఇచ్చినందుకు దేవునికి యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతలు చెప్పువారికి అపజయమే ఉండదు. కానీ మనలో అనేకులు అంతటి విశ్వాసాన్ని కనపర్చలేకపోవుచున్నది నిజం. అనేకులు తమ ప్రార్థనలయందు ఎల్లప్పుడు అనుగ్రహించుమని మాత్రమే అడుగుచున్నారు. అందువలన అవి వారు పొందుటకు ఆలస్యం జరుగుతుందని గ్రహించుకోవాలి. దేవుడు ఎవరి ప్రార్థనైనా వినాలంటే ఆయన చిత్తం చొప్పున జరిగించాలి. ఆయన చిత్తం నెరవేర్చుట కొన్ని సమయాలలో మనకు వీలుపడకపోవచ్చు. అందును బట్టి ఆయన ఆశీర్వాదానికి మనం నోచుకోకపోవచ్చు. ప్రార్థనలయందు అడిగిన వాటిని పొందాలంటే అవి మనం పొందియున్నామని నమ్మాలి. నమ్మి అవి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. అటువంటప్పుడు ఆయనే మనలను బలపరచి, నడిపించి తన చిత్తాన్ని మనయందు జరిగించుకొన సమర్థుడు. మనకు ఆలోచన ఇచ్చి తన పనిని నెరవేర్చుకొనువాడు దేవుడే. మనం ఆయనను గూర్చి, ఆయన మనపై పెట్టిన బాధ్యతలను (పనిని) గూర్చి మాత్రమే ఆలోచిస్తే చాలు. మనం అంతటి సమర్థులమవుతాము. ఎందుకనగా మనం ఆయనను గూర్చి ఆలోచించి ఆయన పని చేస్తే, ఈ లోకంలో ఆయనే మన పని సక్రమంగా జరిగి తగిన ఫలాలు మనం పొందేందుకు సహకరిస్తారు. క్రైస్తవులందరు ఆవిధంగా ఆయన చిత్తాన్ని భూమిపై నెరవేర్చువారిగా ఉండాలని ఆశిద్దాం. దేవునికి భిన్నంగా ఉండి, ఆయన అప్పగించిన సువార్త చేయక, లేక సువార్త జరిగేందుకు తమ వంతుగా సహకరించక మీరు జీవిస్తే తీర్పులోనికి వస్తారు జాగ్రత్త సుమా! ఇందుకు సాక్ష్యంగా గల వాక్యం.........

**అందరూ తమ స్వంతకార్యములనే చూచుకొనుచున్నారు. యేసుక్రీస్తు కార్యములను చూడరు. ★**

ప్రభువైన యేసుక్రీస్తుకు కూడా కార్యాలు ఉన్నాయని, అవి నెరవేర్చుటకే మనందరమూ క్రైస్తవులుగా పిలువబడు తున్నామని గుర్తుంచుకోవాలి. ఎవరైనా మనలను మీరు క్రైస్తవులా అని ప్రశ్నించినపుడైన ఆయన పేరు మనకు పెట్టబడిందని గుర్తుంచుకోవాలి. ఆ పేరును మన జీవితంలో సార్థకత చేసుకోవాలంటే ఆయన మనకు అప్పగించిన పని చేయాలి.మన యాత్ర ముగియక ముందే సంపూర్తి చేయాలి. మన వంతుగా మన శరీరమందు వాటిని సంపూర్తి చేయాలన్నది గుర్తెరగాలి.

# దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం


బిషప్.ఎం.ఎ.పాల్

దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం అనగా అద్వితీయ సత్య దేవుని గూర్చిన అనుభవ జ్ఞానము. ఇట్టి దేవుని గూర్చిన జ్ఞానము మాత్రమే మానవ సమాజాన్ని సంపూర్ణముగా మార్చి వేయగలదు. ఇట్టి దేవునితో సహవాసము ఒక వ్యక్తి జీవితాన్ని రూపాంతరపర్చగలదు అనుట నిస్సందేహం.

ఒక సామెత : **'ఆరు నెలలు సహవాసము చేస్తే వారు వీరు అవుతారట'.** అట్లే ఒక వ్యక్తి దేవునితో సహవాసము కలిగి జీవించినట్లయితే దైవత్వాన్ని ఆపాదించుకొనగలడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు లేనివాడు దేవుడని; అలాంటి వ్యక్తియే పూర్ణ పురుషుడని గ్రహించుచున్నాము. పాపరహితుడైన దేవాది దేవునితో సరియైన సంబంధ బాంధవ్యములోనికి ఒక వ్యక్తి వచ్చినప్పుడు ఆ జీవితం ఎంతో ధన్యమవుతుంది. ఇట్టి దేవునితో అతి సన్నిహిత సంబంధ బాంధవ్యము మానవుని ఒక ఉన్నత స్థాయికి హెచ్చింపజేస్తుంది.

ఈనాడు సమాజాన్ని పాపము ఎంతగా నాశనము చేయుచున్నదో గ్రహించుచున్నాము. మానవుని అంతరంగములో దాగియున్న, పాప స్వభావము ఎంత శక్తివంతముగా పని చేయుచున్నదో మనము గమనించుచున్నాము. అరాచకము, అక్రమము మరియు అవినీతి మానవత్వపు విలువలను సర్వనాశనము చేయుచున్నవి. ఈ హేతువు చేత సమాజములో అశాంతి, అసమాధానము దినదినము ఊహకు అందని రీతిలో అధికమౌచున్నవి.

ఈనాడు మన సమాజములో నైతిక విలువలను గ్రహించలేని అంధత్వములో జీవించుచున్నది. ఒక వ్యక్తి జీవిత పరిస్థితులలో అలసి, నిరాశ, నిస్పృహలో కృంగిపోయి జీవితాన్ని అంతము చేసుకొనే విషాద పరిస్థితులు కోకొల్లలు. ఇట్టి దేవుని గూర్చిన అవగాహనలేని ఈ తరం ఎంతటి భయానక పరిస్థితిలలో ఉన్నదో గ్రహించుచున్నాము. ఇట్టి దారుణ పరిస్థితులకు గల ఏకైక కారణము 'మానవ అంతరంగములో దాగి ఉన్న పాపమే'. పాపముచేసిన మానవుడు, దేవుడు నిర్దేశించిన (నిర్ణయించిన) మహిమను కోల్పోవుచున్నాడు. కావున దేవుని మహిమను కోల్పోవునట్లు చేయు ప్రతీదీ పాపమే.

1. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిపోయిన మానవత్వాన్ని పునరుద్ధరించి ఒక ఉన్నత స్థాయికి హెచ్చించుచున్నది. మానవునికి మంచి, చెడు, విచక్షణ జ్ఞానము ఉన్నప్పటికిని, మంచి చేయాలని ఆశ ఉన్నప్పటికిని చేయలేక, చేయరాని కీడును చేస్తూ సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.

యూదుడైన పౌలు ఆనాటి కాలములో ఒక మహా పండితుడు. దేవుని ధర్మశాస్త్రాన్ని ఎరిగినవాడు, బోధింప సామర్థ్యము కలిగినవాడు; ఆనాటి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానము కలిగినవాడు; అయినప్పటికిని **"అయ్యో! నేను ఎంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?"** అని విలపించినాడు. దానికి గల కారణము తన శరీర అవయవములలో ఉన్న పాపనియమమే అని దైవ ప్రత్యక్షత ద్వారా గ్రహించినాడు.

2. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** "క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ నియమము ద్వారా" మానవుని అంతరంగములో దాగియున్న భయంకరమైన పాప నియమము నుండి విడుదల చేసి దైవ స్వభావములో పాలిభాగస్తులనుగా చేయుచున్నది. దేవునికి మానవునికి గల అడ్డుగోడలను నిర్మూలము చేసి సమైక్యతను కలుగజేయుచున్నది. మానవుని దైవస్వరూపములో పాలివానిని చేయుచున్నది.

3. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో నిజమయిన ఆనంద, సమాధానములను కలుగజేసి, సమాజములో దీవెనకరమైన జీవన విధానాన్ని ఉత్పత్తి చేయుచున్నది.

4. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంధకారమయమైన అజ్ఞానములో నుండి విడిపించి వెలుగు మయమైన జ్ఞానోదయములోనికి నడిపించుచున్నది.

5. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని మూర్ఖత్వములో నుండి విడుదల చేయుచున్నది.

6. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో పశ్చాత్తాపాన్ని కలుగజేసి దైవచిత్తానుసారమైన దు:ఖము ద్వారా రక్షణార్థమైన మారు మనస్సు పుట్టించి, సన్మార్గమునకు నడిపించు చున్నది.

7. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానమే** సర్వమానవ సమైక్యతను గూర్చిన అనుభవ జ్ఞానములోనికి నడిపించే ఏకైక మార్గము.

8. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** అస్థిరమైన లోకములో జీవిస్తున్న మానవునికి సమృద్ధి జీవముతో కూడిన స్థిరమైన జీవనశైలి అనుగ్రహించుచున్నది.

9. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పాపము ద్వారా వచ్చు బానిసత్వములో నుండి విడుదల చేసి నిజమైన ఆత్మీయ స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించుచున్నది.

10. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిన స్థితిలోనుండి విడిపించి దైవ సమానమైన పరిపూర్ణతలోనికి ఎదిగించుచున్నది.

11. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవత్వపు 'నిత్య విలువలను' గ్రహింపచేయగల సామర్థ్యమును కలుగజేయును.

12. దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం వలన దైవశక్తి విడుదలై పాపపంకిలమైన మానవునికి విజయవంతమైన, ఫలభరితమైన, శాశ్వతమైన, పరసంబంధమైన జీవన విధానమును అనుగ్రహించును.

దేవుని మహిమ నిమిత్తమై తాను నిర్మించబడియున్నాననే అవగాహన కలిగినప్పుడు మానవుడు ఈ సమాజానికి ఎంతో క్షేమాభివృద్ధిని కలుగజేయగలడు. మానవత్వపు విలువలను గ్రహింపజేసి దైవత్వములోనికి నడిపించగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మాత్రమే కలుగజేయగలదు.

**"దేవుని (దైవత్వము) సర్వ సంపూర్ణత క్రీస్తులో ప్రత్యక్షపరచబడినది"** అని మన భారతదేశ ప్రథమ అధ్యక్షులైన డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

సర్వమానవ పాప పరిహారము నిమిత్తము యేసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి, మరణించి, పునరుత్థానుడై లేచి జీవించుచున్నాడు. ఆయన మాత్రమే మానవునికి దైవత్వాన్ని అనుగ్రహించినాడు. ఒక వ్యక్తి దైవత్వాన్ని గుర్తించగలిగినట్లయితే దేవునికి మానవునికి గల అతి శ్రేష్టమైన సంబంధాలను గుర్తించి శాంతి సమాధానము కలిగి జీవించగలడు. పాపము మానవుని దేవునితో గల సహవాసము నుండి వేరు చేయుచున్నది. అయితే దైవజ్ఞానము మానవునికి – మానవునికి, దేవునికి – మానవునికి గల సంబంధాన్ని స్థిరపరచుచున్నది. కులతత్వాన్ని, మతతత్వాన్ని, ప్రాంతీయ తత్వాన్ని, జాతి విభేధాలను ఛేదించి శాంతి సమాధానాలు అనుగ్రహించి ఏకైక కుటుంబముగా దేవుని కుటుంబముతో పాలిభాగస్తులనుగా చేయగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానములోనే** యిమిడియున్నది. "ఘనతనొందియుండియు బుద్ధిహీనులైనవారు నశించిన జంతువులను పోలియున్నారు". బుద్ధిహీనత మానవత్వాన్ని దైవత్వములోనికి అడుగిడనీయకుండ ఆటంకపరచుచున్నది మనము గ్రహించుచున్నాము.

మానవునితో సహవాసము అతిభయంకరమైన క్రూర మృగముల మీద ఎంతో ప్రభావం చూపగలిగితే; ఇక **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** ద్వారా కలుగు దైవసహవాసము మానవ సమాజాన్ని ఇంకెంతగా ప్రభావితము చేయగలదో గమనించండి.

**"దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండ నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను." 2 కొరింథి 4:4**

అయితే **"మనము చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశ"**మై యున్నాము. మనము దేవుని సంతానమే; దేవుడే మన తండ్రి. సమస్త మానవాళి ఒకే కుటుంబము; మనమందరము సహోదరులము అని గ్రహింపజేయగల ఏకైక మార్గమే **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం.**

ప్రకృతి సంబంధమైన జ్ఞానము యిహలోక సంబంధమైన నదియు, దయ్యముల జ్ఞానమునై యున్నది. ఈ జ్ఞానము మానవునికి అంధత్వము కలుగజేయుచున్నది. ఇది సత్యమును గ్రహింపనియ్యదు సరికదా! సత్యమును ఎదిరింపజేయుచు నిత్యమరణానికి నడిపించుచున్నది. అయితే దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం యధార్థమైనదై చీకటిలో నుండి, అసత్యములో నుండి, మరణములో నుండి మానవులను విడిపించి వెలుగు మయమైన, సత్యమయమైన, జీవమయమైన సర్వసత్యములోనికి నడిపించుచున్నది. మన పూర్వీకుల హృదయాక్రందన ఇదియే అని గ్రంథములు తెలియజేయుచున్నవి.

అనాది కాలము నుండి మానవుడు దేవుని కొరకు వెతుకులాడుచునే ఉన్నాడు. అయితే **రక్తము చిందిస్తేనే కాని పాపక్షమాపణ పొందలేము** అను నిర్ధారణకు వచ్చి పాపపరిహారార్థమై బలులు అర్పిస్తూ ఉన్నాడు. వేలకొలది జంతువుల బలులచే చిందింపబడిన రక్తము ద్వారా మానవజాతికి విమోచన నేటికీ కలుగలేదు. పక్షులయొక్కయు, జంతువులయొక్కయు రక్తము పాపక్షమాపణ కలుగజేయలేదు. **"అయితే దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"** యోహాను 3:16

కార్ల్‌మార్క్స్ ఒక విశిష్టమైన సంగతి చెప్పాడు. "Christianity, especially in the Protestant form is an ideal religion to remake the characters destroyed by sin." క్రైస్తవ్యం (ప్రత్యేకంగా ప్రొటెస్టంటు క్రైస్తవ్యం) పాపం చేత చెడిపోయిన మనిషి యొక్క ప్రవర్తనను సరిచేయగలిగిన ఆచరణబద్ధమైన మతం.

మానవుడు దేవునికి విరోధముగా పాపము చేయుచూ దైవత్వాన్ని ప్రత్యక్ష పరచలేక దానికి భిన్నముగా రాక్షసత్వాన్ని ప్రత్యక్షపరుస్తున్నాడు. దేవుడు తన దైవత్వాన్ని లోకమునకు ప్రత్యక్షపరుచుటకు, పతనమయిన మానవత్వాన్ని తిరిగి పునరుద్ధరించుటకు, ఆక్షేపించుటకు అవకాశములేని విధముగా ఈ లోకములో ప్రత్యక్షమయ్యాడు. దైవభక్తిని గూర్చిన మర్మమేదనగా – **దేవుడే సశరీరుడుగా ప్రత్యక్షుడాయెను, ఆత్మ విషయమై నీతిపరుడని తీర్పునొందెను, రక్షకుడని జనముల మధ్య ప్రకటింపబడెను; లోకమునందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

నేటి దినాలలో మతము పేరిట మారణహోమం సృష్టించే మత ఛాందస్సులు అనేకమంది ప్రపంచ వ్యాప్తంగా భయానకమైన పరిస్థితులను కలుగజేస్తున్నారు. ఒక విధముగా మతము మానవునికి – మానవునికి మధ్య బలమైన గోడలను నిర్మించి, విషపూరితమైన ద్వేషాన్ని రగిలించుచున్నది. దైవత్వపు అనుభూతిని పొందలేక, మానవత్వపు విలువలను మరచి, సాటిమానవుని సహోదరునిగా గుర్తించలేక శత్రుభావనతో జీవించే వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసి మార్పుగల గొప్ప శక్తి **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానంలోనే** ఉద్భవించే (అగాపే) ప్రేమ, మతము, మానవాతీతమైన దైవిక త్యాగపూరిత ప్రేమ, మతము, మానవ జ్ఞానము సమాజానికి ఇట్టి ప్రేమను అందించుటలో పూర్తిగా విఫలమైనది.

**యేసుక్రీస్తు** సిలువలో ప్రత్యక్షపరచిన త్యాగపూరితమైన ప్రేమద్వారా నేటికీ కోట్లాది హృదయాలను జయించి, మానవ జీవితాలకు నిజమైన శాంతి సమాధానాలను అనుగ్రహించుచున్నాడు. యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించే ప్రతివ్యక్తి జీవితంలో ఈ దేవుని ప్రేమ ప్రత్యక్షపరచబడుచున్నది.

నేటి దినాలలో కోట్లాది మంది ప్రజల హృదయాలలో నుండి పెల్లుబికివచ్చే కొన్ని ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవే :

1) అదృశ్యుడైన దేవుడు ఎవరు?

జ) సశరీరుడుగా ప్రత్యక్షమైన యేసుక్రీస్తే.

2) దేవుని నివాసస్థలము ఎక్కడ?

జ) పరిశుద్ధపరచబడిన మానవ అంతరంగం.


3) మానవుడు దేవుని దృష్టిలో నీతిమంతుడుగా జీవించగడా?

జ) యేసుక్రీస్తు మరణం, ఆయన చిందించిన రక్తం, మానవుని పాపమునుండి మరియు పాప ఫలితము నుండి విడుదల చేసి నీతిమంతునిగా చేయుచున్నది.

4) మానవుడు మరణించిన తరువాత జీవించగలడా?

జ) మానవ చరిత్రలో ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు ఎవ్వరూ లేరు. కారణం మరణం అందరిపై ప్రభుత్వం చేస్తుంది. **యేసుక్రీస్తు పునరుత్థానమే** దీనికి జవాబు.

యేసుక్రీస్తు నిన్న నేడు ఏకరీతిగా ఉన్నవాడు. మరణపుముల్లును విరిచినవాడు; సమాధిని ఖాళీ చేసినవాడు; మానవునికి మోక్షరాజ్యం (స్వర్గం) ప్రసాదించగలిగినవాడు. ఆయన సర్వశక్తుడు, సకలము చేయగలవాడు. ఆయనలో జీవించువారు మరణముపై పూర్తి అధికారము పొందుతారు.




స్నేహితులారా! 'నేను' అనే 'అహం' దేవునికి – మానవునికి, మానవునికి – మానవునికి మధ్యగల సత్సంబంధాలను క్షీణింపజేస్తుంది. కావున 'అహం' విషయంలో జాగ్రత్తపడదాం. ప్రియమైన సోదర సోదరీమణులారా! రండి, త్వరపడండి.

1) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని దుష్టత్వమును రూపుమాపుదాం.

2) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని సకల పరిస్థితులలో మార్పును తీసుకొద్దాం.

3) ఈ సత్యాన్ని మన సమాజానికి చూపిద్దాం, నేర్పిద్దాం, అందరికి తెలియజేద్దాం. ఈ సత్యం మాత్రమే సకల బంధకాలలో నుండి ప్రజలను విడుదల చేస్తుంది.

Let us build a better society so that our future generations may live in peace & Harmony.

మన భావితరాలు సంపూర్ణ ఆనందముతోను, నిత్యము సుఖముతోను శాంతి సమాధానాలతో నివసించులాగున దైవికసమాజాన్ని నిర్మించుటలో సర్వశక్తిగల దేవుడు, సత్య స్వరూపియగు దేవుడు ఈ పత్రికను చదివి, ప్రతిస్పందించు వారికి మరియు మనకందరికి దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం కలుగజేయాలని నా ఆకాంక్ష, నా ప్రార్థన.



# పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం బ్రదర్ వైకెయార్.

## లోకోక్తులు

- గొప్ప పనిని ఎవరూ ఆరంభించలేరు. మనం ఆరంభించిన పనే గొప్పది అవుతుంది - 'జింగ్ జిగ్లర్'
- నిరాశావాదం పిరికితనానికి వేసుకొనే ముసుగు - హిట్లర్
- ఏ ప్రాణిని చంపకూడదు. ఆ ప్రాణిలోని దుర్గుణాన్ని మాత్రమే చంపాలి. అలాగే దుర్గుణాన్ని నిర్మూలిస్తే ప్రతి మనిషి మంచివాడే -యోగివేమన
- మౌనం కూడా ఒకరకంగా మన వాదాన్ని వ్యక్తపరిచే సాధనమే
- బంగాళాదుంప ముక్కల్ని ఉప్పు నీళ్లలో అరగంట నానబెట్టి వేయిస్తే ముక్కలు రుచిగా ఉంటాయి.
- వంటగదిలో చీమలు బారులు తీరాయా? అయితే అవి ఉన్న చోట నిమ్మరసం చల్లండి.



ప్రభువునందు మృతినొందిన మృతులు ధన్యులు - బైబిల్

# శ్రీమతి స్వర్ణలత ఇక లేరు.. ప్రభువునందు మృతినొందారు !




D.O.D.19-12-2016

(మొదటి పేజీ తరువాయి) 2008 ఆగస్టు 15న, విశాఖ నుంచి యలమంచిలికి వెళ్తున్నాం. మాకే అవసరమొచ్చినా నేనున్నాను అనే బాప్టిస్టు నాయకులు టిడిఎస్ కుమార్ గార్ని కలవడానికి. మధ్యలో అనకాపల్లి కొప్పాక దగ్గరున్న సుబ్బారెడ్డి గారింటికి అనుకోకుండానే వెళ్లాం. ఆశ్చర్యం.. అక్కడే టిడిఎస్ కుమార్‌గారున్నారు! ఆ సందర్భంలోనే సుబ్బారెడ్డి గారు 'క్రైస్తవనాడు'కు కంప్యూటర్ కొనేందుకు చెక్కునిచ్చారు. మేము దాన్ని అలానే ఇంటిలోపలున్న వారి శ్రీమతి స్వర్ణలతగార్కిచ్చి ప్రార్థించి ఇమ్మన్నాం. ఆమె మమ్మల్ని బలపరుస్తూ దేవుడు మీకన్ని విధాలా తోడైయుంటాడని దీవించి ప్రార్థించి ఆ చెక్కుని మాకిచ్చారు. తన భర్త ఎంత ఇచ్చేసారో.. ఏమోనన్న ఆలోచన సాధారణంగా ఏ భార్యకైనా వచ్చుట కద్దు. కనీసం తెలుసుకునేందుకైనా చూస్తారు. కాని, ఆమెకు ఆలోచనే లేదు.. ఇక ఆచరణ ఎందుకుంటుంది? అందుకే చూడలేదు. మేము చూడమన్నా ఆమె చూడలేదు. తన భర్త ఏం చేసినా మంచే చేస్తారు. దాన్ని పరిశీలించాల్సిన అవసరం లేదన్నట్లు ఆమె సంతోషంగా చెక్కుని మాకిచ్చారు. తద్వారా భార్యభర్తలు సేవలో ఒకరియెడల ఒకరు ఎలా ఉండాలోనన్నది మేం నేర్చుకునే అవకాశం కలిగింది. మేము ఆ రాత్రి మా కుటుంబ ప్రార్థన అయిన తర్వాతే చెక్కులో ఎంత రాసారో చూసాం. పాతిక వేలుందా చెక్కులో! అలా తొలి కంప్యూటర్ 'క్రైస్తవనాడు' కు వచ్చింది.



పెద్ద కుమారుడు సునీల్ రెడ్డి

కోట సుబ్బారెడ్డి దంపతులు 2012 లోను సహకరించారు.. తద్వారా 'క్రైస్తవనాడు' కు ఓ కెమెరా వచ్చింది. దాన్ని నేటికీ వాడుతున్నాం. భర్త ఓ ప్రక్క మాకిలా సహకరిస్తే.. వారి శ్రీమతి స్వర్ణలతగారు తన వంతుగా ఓసారి వెయ్యిరూపాయలిచ్చారు. అమ్మా! సారిచ్చారు కదా వద్దమ్మా అన్నాను. వద్దనడానికి నీవెవరివి! ఇది 'క్రైస్తవనాడు'కు అంటూ చేతిలో పెట్టారామె. సేవయెడల, సేవా భారం కలిగిన ఆమె పెద్దమనసుకు మా కృతజ్ఞతలు. క్రీస్తు ప్రేమను బట్టి మా కుటుంబాన్ని ఓ అక్కలా.. కాదు కాదు ఓ అమ్మ మనసున్న అక్కలా ప్రేమించేవారు శ్రీమతి స్వర్ణలత గారు. మేము ఏ సమయాన వారింటికి వెళ్లినా.. తనకెంత బాగలేకున్నా లేచి వచ్చి పలుకరించేవారు. అందుకు నిదర్శనంగా.. మా పెద్దకుమారుడు వై.ఎల్.రవిరాజు పెళ్లైన తర్వాత వారింటికి వెళ్లాము. అప్పుడు వారికి ఆరోగ్యం బాలేకున్నా లేచి వచ్చి ప్రార్థనతో నూతన దంపతులకు ఆశీర్వదించారు.. ఆదరించారు. అలాంటి పరిస్థితిలోను ఆదరణచూపి వారి కొరకు ప్రార్థించిన తల్లి ఆమె. ఇది సేవలో మాకో మాదిరైంది. వారింటికి వెళ్లే సమయం భోజనవేళైతే భోజనం పెట్టక పంపేవారు కారు. ఆ సమయాన ఆమె చెంతనే ఉంటూ ఇది తినండి ఇంకొంచెం వేసుకోండనేవారు. అలా మాకు అన్నం పెట్టిన అమ్మ మనసున్న అక్క ఇకలేదని తెలిసిన దినం (19-12-2016) 'లోక' పరంగా మాకోరకమైన బాధ కలిగించింది. "ప్రేమంటే ప్రార్థించడంలోను, మాట ల్లోను చూపేది కాదు. చేతల్లో కనబర్చాలి". అని మాకెల్లప్పుడూ చెప్పే ఆమె మాటలు మాలో మార్మోగుతూనే ఉంటాయి.



కోట సుబ్బారెడ్డి


**తన భర్త సుబ్బారెడ్డి గారిని గురించి ఆమె మాతోను, ఆత్మీయులతోను ఇలా అనేవారు..!**

ఉదయం ఢిల్లీలో, మధ్యాహ్నం హైద్రాబాద్‌లో, సాయంత్రం విశాఖలోను తిరుగుతూనే ఉంటారు నా భర్త. 70 ఏళ్లు పైబడిన ఏమాత్రం అలుపన్నది ఎరుగక నిరంతరం వ్యాపార, వ్యవహార, క్రైస్తవ సామాజిక కార్యక్రమాల్లో తలమునకలై ఉంటారు. ఆరోగ్యాన్ని కూడా ఖాతరు చెయ్యరు. అంటూ ఆయన గురించి అనేవారు. ఆయనకు ఫోన్ చేసి వేళకు భోజనం చేసారా? మందులు వేసుకున్నారా అని అడిగితే ఆయనేమో వేసుకున్నాననేవారట. ఆ మాట విన్న ఈమె మాబోటి వారితో ఆయన అవన్నీ పట్టించుకోరు, నాతో అలా అబద్దాలాడుతారంటే అంటూ నవ్వేవారు. ఈ విషయం వారి మనవళ్లకు, మనవరాళ్లకూ అనేకసార్లు తెలిసిన సంగతే.




చిన్న కుమారుడు సుభాష్ రెడ్డి

అందువల్ల మేమేనాడు ఎవరితో మాట్లాడినా, తుదకు వారి కుటుంబీకులతో మాట్లాడినా ఆమెను గురించి, ఆమె ప్రేమపూర్వక క్రియలను గురించే మాట్లాడేవారం. గత కొన్నేండ్లగా ఆమె అనారోగ్య వార్త విన్నప్పుడల్లా ఆమెను తిరిగి చూడాలి.. ఇంతకు ముందులానే కన్పించాలి అని ప్రభువుని అడిగేవారం. మా మాటే ప్రార్థనగా తీసుకున్న ప్రభువు ఆమెను ఎప్పటిలానే ఆరోగ్యంతో సంతోషంగా చిరునవ్వుతో మాకగుపర్చేవారు. అందుకు దేవునికి స్తోత్రము చెప్పేవారము. ఈ మధ్యే మాకే సంగతీ తెలియరాలేదు. ఏకంగా ఆమె ఇకలేరన్న సంగతి టిడిఎస్ కుమార్ గారు చెప్పేటప్పుడు మా దు:ఖం కట్టలుతెంచుకొంది. ఇందుకు మాకు దేవుడే సాక్షి! ఆమెను గురించి ఇలా వ్రాసి అనేకులకు తెలిపే సందర్భానికి కారకులైన టిడిఎస్ కుమార్ గార్కి మా ధన్యవాదాలు. ఈ సందర్భంలో టిడిఎస్ గారు చేసిన ఫోన్ కాల్, సహాయం మేం మరువలేం.



సీనియర్ బాప్టిస్ట్ పాస్టర్ రెవ.డానియేల్ గాంధీ



బిషప్ ఎం.ఎ.పాల్



బిషప్ ఎం.మోహనరావు



బ్రదర్ శామ్యూల్ కర్మోజి



బాప్టిస్ట్ నాయకులు టి.డి.ఎస్.కుమార్

'క్రైస్తవనాడు' పేపరు పోస్టుద్వారా రాకపోతే ఆమె ఫోన్ చేసేవారు.. ఇంటికెళ్తే ఎందుకు రావట్లేదనేవారు. మా దగ్గర ఆ యా కాపీలు తీసుకునేవారు. దేవుని వాక్యం యెడల ఆమెకున్న ప్రేమకు పరాకాష్ఠగా "వాక్యాన్ని" నిర్భీతిగా సమాజానికి తెలుపుతున్న విధానాన్ని బట్టి 'క్రైస్తవనాడు'ను ఆమె ఎంతో ప్రేమించేవారు. దేవుని వాక్యం తామున్న ప్రాంతంలోనూ మార్మోగాలని సుబ్బారెడ్డి స్వర్ణలత దంపతులు తమ ఇంటి ప్రక్కనే సంఘ నిర్మాణాన్నిగావించారు. అలా ఓ దంపతులు సంఘాన్ని నిర్మించి, కాపరిని ఏర్పరచి, పోషిస్తున్న విధానం ఎక్కడా చూడలేదు.. అది "సుబ్బారెడ్డి స్వర్ణలత" దంపతులకే సాధ్యమైందన్న సాక్ష్యం పొందిన కుటుంబం వారిది. శ్రీమతి స్వర్ణలత గార్ని గురించి ఎంతో చెప్పాల్సి ఉన్నా ఇప్పుడున్న సమయాన్ని బట్టి బాధతోనే ఈ అక్షర అశ్రుతాంజలిని ముగిస్తున్నా!

టిడిఎస్ కుమార్ గారే శ్రీమతి స్వర్ణలత గారు ప్రభు చెంతకు వెళ్లిపోయారని మాకు తెలిపారు. సుబ్బారెడ్డి గారి కుటుంబం కొరకు మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని మరోసారి తెలుపుతున్నాం. " ఏనాటికైనా.. ఆమె ఉన్న ప్రభుచెంతకు మనమే చేరాల్సినవారము జాగ్రత్త అని మరోసారి అందరికి గుర్తుచేస్తూ ఆ సంగతిని మేమూ గుర్తు చేసుకుంటున్నామని తెలియజేస్తున్న...." - 'క్రైస్తవనాడు' కుటుంబాలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

**సమాధి కార్యక్రమంలో పాల్గొన్న కాపర్లు**



డా.లూక్




హిస్టోరియన్ రెవ.ఐజియా




రెవ.విన్సెంట్ జెకర్యా

**నేడు 21-12-2016 జరిగే కార్యక్రమంతోబాటు సమాధి కార్యక్రమ ఫోటోలు, ఆమెను గురించి ప్రముఖుల సాక్ష్యాలు జనవరి 'క్రైస్తవనాడు'లో.**

MARANATHA THEOLOGICAL SEMINARY
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినరీ
హైదరాబాదు - HYDERABAD


Dr. Nireekshana Kancharla
Director - Maranatha Theological Seminary


Rev. G. Moses Choudary
Founder & President - Maranatha Visvasa Samajam

Courses - Accredited by ATA

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |


Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును

| | | |
|---|---|---|
| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |

(Accredited by CFNABS - USA)


MTS Students 2016 - 2017


MTS Faculty


MTS Library

- Admissions are in Progress
- అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
- ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు

VOCATIONAL COURSES FOR WOMEN
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

Painting Embroidery Computer Tailoring

Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com

# బౌన్సర్ల (బాడీగార్డుల) మధ్య బోధకులు!

వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



LIVING WORD
Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus:

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL

కాపరి కావలెను

ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్
ESTD. : 1948
కంచరపాలెం, విశాఖపట్నం - 530 007.

దశాబ్దాల చరిత్ర కలిగి ప్రముఖ బాప్టిస్టు సంఘాల్లో ఒకటైన 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్' కి కాపరి కావలెను. అర్హతలు, దిగువున ఇవ్వబడ్డాయి. అర్హులైనవారు సంప్రదించగలరు.

**వయస్సు**
- 45 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల మధ్యవయస్సు కలిగి వివాహితుడై ఉండాలి.

**విద్యార్హత**
- సెక్యులర్ లో బి.ఎ. ఆపైన, థియొలజీలో బి.డి./ ఎం.టి.హెచ్ Etc..
- ఎ.సి.టి.సి./ సిరంపూర్ కాలేజీలకు ప్రాముఖ్యత లేదా వాటికి అనుబంధ కాలేజీలై ఉండాలి.
- తెలుగు / ఇంగ్లీషు / హిందీ భాషల్లో పట్టుండాలి.

**ప్రభుత్వాధికార మ్యారేజీ లైసెన్సు పట్టా కలిగుండాలి**

**అనుభవం**
- బాప్టిస్ట్ చర్చిలలో కనీసం 10 నుంచి 15 సంవత్సరాలు అనుభవం ఉండాలి.
- ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు పాడగలగాలి.

**జీతం**
- విద్యార్హతలు, అనుభవము, బోధించే విధానాన్నిబట్టి మరియు ప్రస్తుత కాలంలో ఉన్న అవసరాలనుబట్టి జీతం నిర్ణయించబడుతుంది.

పైన చెప్పబడిన అర్హతలున్నవారు ఈ క్రిందివారిని సంప్రదించగలరు :

*సంఘాధ్యక్షుడు లేక సెక్రటరీ*
ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్
ఓల్డ్ ఐటిఐ జంక్షన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కంచరపాలెం
విశాఖపట్నం - 530 007.
ఫోన్ : 9618317600 / 9885739383

**వైయంసిఎ / ట్రినిటీ చర్చ్**

**వీటికి సంబంధించిన వార్తలు సమయాభావం వల్ల , వివరాలకై వారిని సంప్రదించుటలో జరిగే జాప్యం వల్ల ప్రస్తుతానికి ఇవ్వలేకపోతున్నాం. తదుపరి 'క్రైస్తవనాడు'లో ఆ యా వివరాలు పాఠకులకు అందించగలం - ఎడిటర్.**

<u>లోకోక్తులు :</u> అందరిని మెప్పించలేం. కాని, అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటే ఒప్పించడం సులభం.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను ఆరు గుర్రాలతోనైనా వెనక్కి రాబట్టలేము – గోల్డ్ స్మిత్.

పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను - 1 తిమోతి 1:15

లోకరక్షకుని సువార్త మహాసభలు

25,26,27 డిశంబర్ 2016
ఆది,సోమ,మంగళవారములలో సా॥ 5:30గం॥ల నుండి


దైవవర్తమానికులు :
బిషప్ ఎం.ఎ.పాల్ గారు
క్రైస్ట్ చర్చ్, విశాఖపట్నం.

స్థలం : జివియంసి కళ్యాణ మండపం,
బాలాజీనగర్ బస్టాప్ ఎదురుగా
ఆరిలోవ, విశాఖపట్నం.

అందరూ ఆహ్వానితులే


దైవవర్తమానికులు :
బ్రదర్ ఉపేందర్ గారు
విక్టర్ బైబిల్ మినిస్ట్రీ, హైద్రాబాద్.

ప్రేమతో ఆహ్వానించువారు :

యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం సంఘుసభ్యులు, డోర్.నెం. 13-1540/1, బాలాజీ నగర్ బస్టాప్, ఆరిలోవ, విశాఖ - 40. సెల్ : 9059079267, 9346960601, 8520946959



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.